నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

బుధవారం 15 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 15, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12



బస్వాపూర్‌లో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ




## కాంగ్రెస్ హయాంలో
# అభివృద్ధి శూన్యం

### ఔర్ ఏక్ ధక్కా.. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పక్కా



- లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించుకుందాం
- సంక్షేమ పథకం అందని ఇల్లులేదు
- సాగులోకి బీడు భూములు
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ
- జగదేవ్‌పూర్ మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

12

కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యమని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ ఆరోపించారు. జగదేవ్‌పూర్ మండలంలోని జంగంరెడ్డిపల్లె, తీగుల్ నర్సాపూర్, చాట్లపల్లి గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచింద న్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు, మతతత్వ బీజేపీకి ఓటేస్తే కులమతాల మధ్య ఘర్షణలు జరగడం ఖాయమన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయకసాగర్ ద్వారా వేలాది ఎకరాల బీడు భూములు సాగులోకి వచ్చాయని తెలిపారు. సీఎం కేసీఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

– జగదేవ్‌పూర్, నవంబర్14



హుస్నాబాద్‌లోని రెండో వార్డులో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

## కాంగ్రెస్‌కు
# ఓటేస్తే చీకట్లు

12

- మాయమాటలు నమ్మితే మోసపోతాం
- కరీంనగర్ ప్రజలు తిరస్కరించిన నాయకుడు ఇక్కడ అభివృద్ధి చేస్తాడా..?
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆశీర్వదించండి
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- అర్హులందరికీ గృహలక్ష్మి, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదే
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్‌లోని ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం



హుస్నాబాద్‌లో నృత్యాలు చేస్తున్న ప్రజా ప్రతినిధులు, మహిళలు

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని, తిరిగి అంధ కారంలోకి వెళ్తామని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 2, 7, 14, 17 వార్డుల్లో మంగళ వారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ తెలం గాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో రాష్ట్రాన్ని ముందుంచారని గుర్తుచేశారు. కరీంనగర్‌లో మూడుసార్లు తిరస్కరించిన నాయకుడు హుస్నాబాద్‌కు వచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పితే నమ్మడానికి ఇక్కడి ప్రజలు అమాయకులు కాదని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచిం చారు. అర్హులందరికీ గృహలక్ష్మి ఇండ్లు, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తా నని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షే మాన్ని చూసి ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.

– హుస్నాబాద్, నవంబర్ 14



చిన్నకోడూరు మండలం అల్లీపూర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డి తదితరులు

# మంత్రికే మా మద్దతు

- **తీర్మానాల జోరు**
- అల్లీపూర్, కిష్టాపూర్, రామంచ గ్రామాల్లో ఏకగ్రీవ తీర్మానాలు
- ఆయా కుల సంఘాల సంపూర్ణ మద్దతు
- జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డికి తీర్మాన పత్రాలు అందజేత
- గ్రామాల్లో బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- చిన్నకోడూరు మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

2

## పనిచేసే ప్రభుత్వానికి
# అండగా ఉండాలి

### పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అహంకారానికి హద్దుల్లేవ్

- బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు
- ఢిల్లీ పార్టీలకు తెలంగాణలో స్థానం లేదు..
- మాటల గారడీతో ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు
- కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి ఖాయం
- బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్
- దౌల్తాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన జనం

12



దౌల్తాబాద్‌లో రోడ్‌షో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



దౌల్తాబాద్ మండలం లింగరాజ్‌పల్లిలో వృద్ధుడిని ఆలింగనం చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, చిత్రంలో బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీరెడ్డి